క్లుప్తంగా

14మంది ఎంపిక

ఖమ్మం రాపర్తినగర్: నగరంలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో బుధవారం జరిగిన జాబ్ మేళా ముగిసింది. జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన అపోలో ఫార్మాసిస్ట్ నియామకాల కోసం ఏర్పాటు చేసిన ఈ మేళాకు మొత్తం 51 మంది అభ్యర్థులు హాజరు కాగా 24 మందిని ఎంపిక చేసి తుది జాబితాలో 14 మందికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎస్.మాధవి, కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్‌గా పని చేస్తున్న లాల్‌బీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా బుధవారం టీపీటీఎఫ్ కమిటీ ఆధ్వర్యాన పాఠశాలలో ఆమె కుటుంబసభ్యులకు రూ.15,500 నగదును విద్యాశాఖాధికారి బి.చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు, మండల ప్రధాన కార్యదర్శి రామారావు, గోవిందరావు, భాగ్యలక్ష్మి, చీనా, నాగేశ్వరరావు, వీరబాబు, సుజాత, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఫణికుమారి పాల్గొన్నారు.

కుంకుమ పూజలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గాంధీచౌక్‌లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి 78వ వార్షిక కల్యాణ మహోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. నిర్వహణ కమిటీ అధ్యక్షుడు వేములపల్లి నగేష్ పర్యవేక్షణలో మహిళలు పూజలో పాల్గొని స్వామివారిని పూజించారు.

వార్డులుగా మున్సి‘పాలన’..

- ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులు ఖరారు?
- త్వరలో గెజిట్ విడుదల చేయనున్న ప్రభుత్వం

ఖమ్మంరూరల్: నూతనంగా 12 గ్రామపంచాతీల పరిధిని కలుపుతూ ఫిబ్రవరి 6న ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులు ఖరారు చేసినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ త్వరలో ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు సమాచారం. జనాభా ప్రాతిపదికన వార్డులను వర్గీకరించగా 32 వార్డులుగా వచ్చే అవకాశం ఉంది.



ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయం

వార్డుల వారీగా వివరాలు..

వార్డు	ప్రాంతాలు
1	పల్లెగూడెం, రెడ్డిపల్లి, సాయినగర్, వికలాంగులకాలనీ, భద్రాద్రి కాలనీ
2	రాజీవ్‌గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, సాయికృష్ణనగర్
3	నాయుడుపేట, కరుణగిరి
4	జలగంనగర్, ఆర్టీసీ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియా
5	పెదతండా కాలనీ, కేబీఆర్‌నగర్, ఆర్టీసీ కాలనీ
6	సాయిప్రభాత్‌నగర్ 1 అండ్ 2, టెంపుల్ సిటీ, అభయ టౌన్‌షిప్, సింగరేణి కాలనీ, గుర్రాలపాడుతండా
7	గుర్రాలపాడు, ఆర్టీసీ కాలనీ, శ్రీవారినగర్ కాలనీ, సత్యసంకల్ప కాలనీ, శబాస్ మేసిరెడ్డి నగర్
8	ఇందిరమ్మ ఫేస్ 1, కోటనారాయణపురం, ఎస్ఆర్‌నగర్, మహాలక్ష్మి వెంచర్, ఏవీఆర్‌నగర్,
9	చినవెంకటగిరి, జంగాల కాలనీ, ఎస్సీ బీసీ కాలనీ పార్ట్ 1
10	ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఓసీ కాలనీ, నంద్యాతండా
11	బీసీకాలనీ(వంజరకాలనీ పార్ట్)
12	పెదవెంకటగిరి, ఎస్సీ బీసీ కాలనీ పార్ట్ 2
13	ఇందిరమ్మకాలనీ ఫేస్2, జీ+1 కాలనీ, బీవీఆర్ పెట్రోల్ పంప్, వెంకటగిరి క్రాస్‌రోడ్
14	మహరాజులు కాలనీ, బొల్లగడ్డ, పాటిమీదతండా, చాకలిబజార్
15	ఎస్సీ బీసీ కాలనీ, జీపీ సెంటర్, ఆంజనేయస్వామి టెంపుల్ ఏరియా
16	మద్దులపల్లి పార్ట్, మోడల్‌కాలనీ, డబుల్‌బెడ్‌రూం, లక్ష్మీనగర్
17	మద్దులపల్లి ఓల్డ్ విలేజ్, ఇందిరమ్మ కాలనీ, టీకేఆర్ వెంచర్, వీరాంజనేయ వెంచర్
18	బారుగూడెం, శ్రీసిటీ, వాయుపుత్రనగర్
19	గొల్లగూడెం, డబుల్‌బెడ్‌రూం, శ్రీసిటీ రోడ్ నంబర్ 7, 8, 9, వెంకటాద్రి టౌన్‌షిప్
20	బొడ్రాయిసెంటర్, సావిటి సెంటర్, ఎస్సీ కాలనీ(సీఎస్ఐ చర్చి), బీసీ కాలనీ
21	నిమ్మతోట బజార్, ఎస్‌వీఆర్ నగర్, ఎస్సీ కాలనీ(మైసమ్మ టెంపుల్), కాచిర్లబండ
22	టీఎన్జీవోస్ కాలనీ 1 అండ్ 2, సాయిగణేష్‌నగర్, సప్తగిరినగర్
23	గాయత్రీనగర్, సత్యనారాయణపురం, సాయినగర్, ఇందిరమ్మ కాలనీ, రాఘవేంద్రనగర్
24	సూర్యనగర్ అండ్ చంద్రనగర్, తాళ్లేసేతండా, చినతండా, కేఎల్ఆర్ బృందావనం అండ్ గోకులకృష్ణనగర్, ఆదిత్యటౌన్‌షిప్, నందనవనం, లక్ష్మీగాయత్రినగర్
25	బీబీఎం స్కూల్ ఏరియా, టీచర్స్ కాలనీ పార్ట్, నడిమితండా, లెక్చరర్స్ కాలనీ
26	పెదతండా జీపీ రోడ్, టీచర్స్ కాలనీ
27	ఆర్ఎస్‌నగర్, పెదతండా, లక్ష్మీబృందావనం కాలనీ
28	షాబాద్‌నగర్, నారపోగుబజార్, హెచ్ఎస్ బజార్, శ్రీరాంనగర్ పార్ట్ 1, 2, మారుతీనగర్ రోడ్ నంబర్ 7, 8, 9, చైతన్యనగర్
29	రైస్ మిల్ ఏరియా, వెంకటసుధానగర్, అయోధ్యనగర్, మారుతీనగర్, శ్రీరాంనగర్ పార్ట్ 1 అండ్ 2,
30	ఆటోనగర్ కాలనీ, డీబీఆర్ నగర్, సాయిబృందావనం కాలనీ, పాన్నేకల్ డొంక, కొప్పుల భద్రయ్య నగర్
31	ఏదులాపురం ఎస్సీ కాలనీ, గణపూర్ స్టేజీ, ఆదిత్యనగర్ 1 అండ్ 2
32	ఏదులాపురం బీసీ కాలనీ, వెంపటినగర్, ఓరుగంటినగర్, సింహాద్రినగర్

అయితే ప్రభుత్వం అధికారికంగా గెజిట్ విడుదల చేసే సమయాన వార్డుల్లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది.

ఆడపిల్లలను ఆదరించండి

ఆడపిల్ల పుడితే ఆనందించాలని, వారిని ఆదరించాలని పలువురు అధికారులు పేర్కొన్నారు. మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలాల్లోని పలు గ్రామాల్లో ఆడబిడ్డ పుట్టిన వారి ఇళ్లకు వెళ్లి దంపతులను సన్మానించారు. పండ్లు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డను భారంగా భావించొద్దని, మగ పిల్లలతో సమానంగా పెంచి చదివించాలని కోరారు.

– సాక్షినెట్‌వర్క్



కూసుమంచి: పోచారంలో నారబోయిన ప్రమోద్‌కుమార్-సునీత దంపతుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



తిరుమలాయపాలెం: బచ్చోడులో బుర్ర నవీన్-అశ్విని దంపతులను సన్మానిస్తున్న డీపీఓ పుల్లయ్య, తదితరులు



కామేపల్లి: కేసగాని ఉదయ్-కల్పన దంపతులను సన్మానిస్తున్న జిల్లా ఉద్యాన శాఖాధికారి మధుసూదన్, ఇతర అధికారులు



నేలకొండపల్లి: సుర్దేపల్లి సన్మాన కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు, ఇతరులు

పన్నుల వసూలు వేగిరం చేయాలి

- డీపీఓ ఆశాలత

ఖమ్మంవన్‌టౌన్: గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు వేగిరం చేయాలని డీపీఓ ఆశాలత అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని డీపీఆర్‌సీ భవనంలో డీఎల్‌పీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లతో వార్షిక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీలు, మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకంలోని పలు అంశాలను చర్చించారు. అంజెండాలో ఉన్న పలు అంశాలను చర్చించి వాటిని వందశాతం పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎల్‌పీఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డీపీఓ, ఇతర అధికారులు

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన బీఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన సభ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషిచేసి నియోజకవర్గం నుంచి పది వేల మందిని తరలించాలని సూచించారు. పార్టీ ఖమ్మం నగర, రఘునాపాలెం మండల అధ్యక్షులు పగడాల నాగరాజు, వీరునాయక్‌తో పాటు కూరాకుల నాగభూషణం, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కర్నాటి కృష్ణ, మక్బూల్, బచ్చు విజయ్‌కుమార్, ఖమర్, తిరుమలరావు, సుగుణరావు, మెంతుల శ్రీశైలం, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పువ్వాడ, నాయకులు

రఘునాథపాలెం: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మండడపు నర్సింహారావును మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ఆయనను పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. నాయకులు పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్, సిరిపురపు సుదర్శన్, భూక్యా లక్ష్మణ్, రాము, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రభుత్వం విఫలం

కామేపల్లి: రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే విఫలమైందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ ఆరోపించారు. బుధవారం మండలంలోని ముచ్చర్ల గ్రామంలోని తూము బాబు నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీర్థాల చిదంబరరావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, జాటోత్ జాయ్‌లూసీ, దుద్దుకూరి రాంబాబు, నున్నావత్ సూర్య, లకావత్ బీమానాయక్, అజ్మీరా రాజునాయక్, పుచ్చకాయల ఉదయ్‌కిరణ్, ముత్యం రామకృష్ణ, ధరావత్ నాగేశ్వరరావు, బత్తుల పుల్లయ్య, వెంకటస్వామి, దేవండ్ల కృష్ణయ్య, ఆదూరి ప్రసాద్, తాటిపల్లి నరసింహారావు, గుజ్జర్లపూడి సత్యం, పగడారపు రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరిప్రియానాయక్

ఏడి చెత్త ఆడనే..





బీరోలు, ఎదుళ్లచెరువులో ఇళ్ల ముందు పేరుకుపోయిన చెత్త కుప్పలు

- గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త
- నిధుల కొరతతో చేతులెత్తేస్తున్న కార్యదర్శులు
- గ్రామస్తులే శుభ్రం చేసుకుంటున్న దుస్థితి

తిరుమలాయపాలెం: గ్రామాల్లో పరిశుభ్రత గాడితప్పుతోంది. ప్రభుత్వం పల్లెప్రగతి పేరుతో గ్రామాల్లో చెత్త నిల్వలను ఇళ్ల వద్ద నుంచి సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించేందుకు గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్లు ఏర్పాటు చేసింది. నేడు నిధుల కొరతతో గ్రామాల్లో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. ట్రాక్టర్లకు కనీసం డీజిల్ ఖర్చులు కూడా లేవని తాము ఎన్నిసార్లు తమ సొంత డబ్బులు పెట్టుకోవాలంటూ పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు. దీంతో ఇళ్ల ముందే చెత్తనిల్వలు పేరుకుపోతున్నాయి. కొందరు భరించలేక చెత్తకుప్పలను వారే తీసుకెళ్లి ఊరిబయట పడేస్తున్న పరిస్థితి ఉంది.

ఎటు చూసినా చెత్తే..

మండలంలోని బీరోలు గ్రామంలో ఏ ఇంటి ఎదుట చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడిగితే డీజిల్‌కి డబ్బులు లేవని, తామేమి చేయలేమని చెబుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి చెత్త నిల్వలు తరలించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



బీరోలులో చెత్త తీసుకెళ్తున్న వ్యక్తి

సమస్య రాకుండా చూస్తాం..

గ్రామాల్లో చెత్త సేకరణకు ట్రాక్టర్‌కు వినియోగించే డీజిల్‌కు డబ్బులు లేక ఇబ్బందులు వస్తున్నాయి. అయినా సెక్రటరీలు సొంత ఖర్చులతో నెట్టుకొస్తున్నారు. జనరల్ ఫండ్ నిధులను వినియోగించేందుకు కూడా చెక్కులు పాస్ కావడం లేదు. సమస్య రాకుండా చూస్తాం.

– సూర్యనారాయణ, ఎంపీఓ

సంక్షిప్తంగా..

వినతుల వెల్లువ..

● కమిషనర్‌కు..

ఖమ్మం మామిళ్లగూడెం: సమస్యల పరిష్కారం కోసం సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యాన బుధవారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఖమ్మం గాంధీ పార్కు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో చోరీలు జరగకుండా రెగ్యులర్ వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యన పార్కులో ఒకరి మోటార్ సైకిల్ చోరీకి గురైందని గుర్తుచేశారు. ఆయన వెంట సంస్థ ప్రధాన కార్యదర్శి సాధినేని జనార్దన్‌రావు, కార్యదర్శులు గుదిమళ్ల సూర్యప్రకాశ్, అనాషి రాధాకృష్ణ, సంస్థ సభ్యులు రిటైర్డ్ తహసీల్దార్ ఆర్.రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

● డీఈఓకు..



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు బుధవారం స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద డీఈఓకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు విజయ అమృత కుమార్, కట్ట శేఖర్‌రావు, టి.రత్నకుమార్, లింగం సతీష్, సుబ్బారావు, సురేష్, రాంబాబు పాల్గొన్నారు.

● ఎంపీడీఓకు..

నేలకొండపల్లి: తమ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం తీరు మారకుంటే ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని పంచాయతీ వర్కర్లు బుధవారం ఎంపీడీఓ ఎం.యర్రయ్యకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు రహీముతుల్లా మాట్లాడగా.. సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాచేపల్లి అనిత, నాగరాజు, షేక్ సైదులు, వీరబాబు, పి.బాబు, చంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానాలు..

● యాదవులు రాజకీయంగా ఎదగాలి

నేలకొండపల్లి: యాదవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్లు నిండిన ప్రతీ యాదవ్‌కు రూ.3 వేల పెన్షన్, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలను ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నేలకొండపల్లికి చెందిన మెగరపు రోశయ్యను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామకపు పత్రం అందించి సన్మానించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు లిక్కి హనుమంతరావు, చెన్నబోయిన మల్లయ్య, మారుతి శ్రీను, తెల్లగొర్ల లింగస్వామి, రమేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

● సమస్యల పరిష్కారానికి కృషి

ఖమ్మంలీగల్: జిల్లాలో నోటరీ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు అన్నారు. నూతనంగా ఎన్నికైన నోటరీ న్యాయవాద సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం ఆయనను కలిసి సమస్యలపై చర్చించారు. నోటరీల సంఘం గౌరవాధ్యక్షుడి హోదాలో నోటరీ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నోటరీ న్యాయవాద సంఘం అధ్యక్షుడు పారుపల్లి అమర్‌చంద్, ఉపాధ్యక్షుడు కన్నేటి వెంకటరమణారావు, ప్రధాన కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ చౌదరి, సంయుక్త కార్యదర్శి నారాయణ స్వామి, కోశాధికారి రెడ్డెయ్య పాల్గొన్నారు.

● జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

కామేపల్లి: మండలంలోని పాన్నేకల్ గ్రామంలో అయ్యప్ప ఫైనాన్షియల్ సర్వీస్, మోహన్ సాయి బైక్ జోన్ సహకారంతో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యనారాయణ, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, పోట్ల శ్రీకాంత్, అప్పన పిచ్చయ్య, మల్లెల వసంతరావు, వల్లభనేని అశోక్, శిలాసాగరపు నాగేశ్వరరావు, గంగారపు భాను, దండుగల నాగయ్య, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలేటి కిరణ్, మాలపూలు గోపీకృష్ణ, చంద్రశేఖర్, సునీల్, లింగరాజు, బోరిగొర్ల నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

● దివ్యాంగుల సేవా సమితి ఏర్పాటు

రఘునాథపాలెం: దివ్యాంగులు స్వాభిమానంతో, సమాన హక్కులతో జీవించాలనే దిశగా దివ్యాంగుల సేవా సంమితి కృషి చేస్తోందని రాష్ట్ర దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు పీ.వీ.చలమయ్య పేర్కొన్నారు. మంగళవారం రఘునాథపాలెంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల స్థాయి కమిటీ ఎన్నికలు నిర్వహించి నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పరిశీలకుడిగా రాష్ట్ర సలహాదారుడు గడిపూడి భాస్కరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బి.రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడిగా తూముల రామకృష్ణచారి, సలహాదారుడిగా షేక్ యాకుబ్‌మియా, ఉపాధ్యక్షుడిగా ఆంగోతు శివలాల్, కార్యదర్శిగా బానోత్ బిచ్చ, సహాయ కార్యదర్శిగా జి.మంగయ, నిధులాధికారిగా ఎం.ఉపేంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా పి.నాగరాజు, షేక్‌నజియ, బి.లాల్‌సింగ్, టి.పవన్‌లను ఎన్నుకున్నారు.

● జై బాపు, జై భీమ్, జై సంవిధాన్..



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కూసుమంచి: కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించి నుంచి కూసుమంచి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ శాంతి సందేశాన్ని, అంబేద్కర్ రాజ్యాంగ విలువలను ప్రజలకు చేరవేసేందుకే కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, పార్టీ మండల అధ్యక్షులు మట్టె గురవయ్య, ఎండీ హఫీజుద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, భూక్యా సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

● టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా లక్ష్మి



నియామక పత్రం అందుకుంటున్న లక్ష్మి

ఖమ్మం లీగల్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా ఖమ్మంకు చెందిన న్యాయవాది కేవీపీ లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది లక్ష్మి గతంలో మహిళా ప్రతినిధిగా, ప్రస్తుతం క్రీడల కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

● పెంచిన ధరలకు వ్యతిరేకంగా నిరసన

ఖమ్మంఅర్బన్/తిరుమలాయపాలెం: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిరసిస్తూ బుధవారం సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈనేపథ్యాన నగరంలోని మమత క్రాస్‌రోడ్డులో సీపీఐ ఆధ్వర్యాన, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ప్రజాపంథా ఆధ్వర్యాన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీల నేతలు పగడాల మల్లేష్, బానోతు లింగ, వెంకటమ్మ, ఉమా, ఎల్లమ్మ, నాగమణి, ఉప్పమ్మ, నిర్మల, అనసూర్య, నాగేశ్వరరావు, కొండయ్య, శ్రీనివాసరావు, నాగమణి, రవి పాల్గొన్నారు.

● 'సర్వజ్ఞ' విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: భద్రాద్రిలో జరిగిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి సాంస్కృతిక వారధి నిర్వహించిన నృత్యోత్సవంలో తమ విద్యార్థిని అదితి మాన్య అద్భుత ప్రదర్శించిందని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. బుధవారం విద్యార్థిని పాఠశాలలో అభినందించారు.

● విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

ఖమ్మంరూరల్: మున్సిపల్ పరిధిలోని ఏదులాపురం సబ్ డివిజన్‌లో ఓఅండ్ఎం అధికారులు విద్యుత్ ప్రమాదాలపై బుధవారం వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ తీసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఈ నాగేశ్వరరావు, ఏడీఈ రామకృష్ణ, ఏఈ ప్రభాకర్‌రావు, విస్సెల, భాస్కర్, రామారావు పాల్గొన్నారు.

● నేడు విద్యుత్ సరఫరా బంద్..

గుర్రాలపాడు సబ్ స్టేషన్‌లో 11కేవీ వెంకటగిరి లైటింగ్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ ప్రభాకర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు రజబ్ అలీ, కూరాకుల వర్ధంతి

రఘునాథపాలెం: మాజీ ఎమ్మెల్యే మహ్మద్ రజబ్ అలీ, మాజీ సర్పంచ్ కూరాకుల నర్సయ్య వర్ధంతి కార్యక్రమాలు గురువారం రఘునాథపాలెం మండలం పాపటపల్లిలో నిర్వహించనున్నారు. ఈసందర్భంగా సీపీఐ శ్రేణులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కలిసి వారి విగ్రహాల వద్ద నివాళులర్పించనుండగా, ఏర్పాట్లు చేశారు.

● సీఆర్ వర్ధంతి

ఖమ్మం మామిళ్లగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి చంద్రరాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించగా.. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవిలతో పాటు శింగు నర్సింహారావు, క్లైమెంట్, కళావతి, సలాం, శివరామకృష్ణ, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

● 'బొమ్మ'లో టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్..

ఖమ్మంఅర్బన్: నగరంలోని బొమ్మ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యాన కాలేజీలో ఈనెల 11, 12 తేదీల్లో విద్యార్థులకు టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ సత్యప్రసాద్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ ఫెస్ట్‌లో ఉమ్మడి తెలుగు జిల్లా విద్యార్థులు పాల్గొని మల్టీ మీడియా ప్రజెంటేషన్స్, ఇంజినీరింగ్, సైన్స్, ఎంబీబీఎస్, ఫార్మసీ తదితర రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షం, డీన్ కిరణ్‌జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

● విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మంరాపర్తినగర్: ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీరుల్లా మాట్లాడగా.. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, పిచ్చయ్య, లయన్స్ క్లబ్ ప్రతినిధులు డీసీపీ రావు, గెల్లా శ్రీరామ్, దుర్గానాగేశ్వరరావు, కృష్ణమూర్తి, లక్ష్మీనరసింహారావు, సందీప్, ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

● యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు

నేలకొండపల్లి: యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అలేటి పరంజ్యోతి అన్నారు. బుధవారం స్థానిక కాలేజీలో మాదక ద్రవ్యాల పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి, కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● రేషన్‌కార్డుల లోపాలు సరి చేయాలి

నేలకొండపల్లి: రేషన్ కార్డుల లోపాలను సరి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కే.వీ.రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

ఖమ్మంవన్‌టౌన్: ఎన్ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వేగినాటి ఉదయ్, నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్‌లు జెండా ఎగురవేసి మాట్లాడారు. హరీష్‌వర్ధన్, ఫజల్, గణేష్, త్రినేష్, యశ్వంత్, రఫీ, పండు తదితరులు పాల్గొన్నారు.